www.apteachers.in

# రాజీవ్ విద్యా మిషన్,

# ఆం.ప్ర. హైదరాబాదు

## అకడమిక్ మానిటరింగ్

అకడమిక్ మానిటరింగ్ అనగా

- పాఠశాలలను తరచుగా సందర్శించి వివిధ అంశాలను పరిశీలించి, పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు, సలహాలిచ్చి ప్రోత్సహించే ప్రక్రియ.

www.apteachers.in

www.apteachers.in

## పర్యవేక్షణ ఎందుకు?

- మానిటరింగ్ అనేది ఒక పాఠశాలలో ఏఏ అంశాలు బాగున్నాయో, ఏఏ అంశాలలో ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందో చెప్పడానికి.
- బాగా పనిచేసిన ఉపాధ్యాయులను ప్రోత్సాహించడానికి.
- పాఠశాల పనితీరు తెలుసుకోవడానికి.
- బోధనాభ్యసన ప్రక్రియలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి.
- గుణాత్మక విద్య సాధనకు.
- వనరుల సద్వినియోగమయ్యేలా చేయడానికి.
- పిల్లల అభ్యసనలో ఎదుర్కొనే సమస్యలకు సూచనలు ఇవ్వడానికి.
- రికార్డులు - రిజిష్టర్లు పరిశీలించి సూచనలు ఇవ్వడానికి.

## పర్యవేక్షణ అంటే?

- తరచుగా పాఠశాల సందర్శన జరుగుతుంది.
- ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుంది.
- బాగా పనిచేస్తున్న వారిని ప్రోత్సహించడం జరుగుతుంది.
- వ్యవస్థలో తాము ఒకరిగా ఉంటూ సమస్యల సాధనకు కృషి చేస్తారు.

www.apteachers.in

www.apteachers.in

## తనిఖీ అంటే

- సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే జరుగుతుంది.
- ముందుగానే తెలియజేసి తనిఖీ చేయడం జరుగుతుంది.
- లోపాలను గుర్తించి తగిన చర్యలను తీసుకోవడానికి ఉద్దేశించినది.
- పై అధికారిగా తనిఖీ నిర్వహిస్తారు.

మానిటరింగ్:

- తరచుగా పాఠశాలలను సందర్శించి వివిధ అంశాలను పరిశీలించి వాటి అభివృద్ధికి తగు సూచనలు, సలహాలిచ్చి ప్రోత్సహించే ప్రక్రియ.

అకడమిక్ మానిటరింగ్:

- పాఠశాలలను తరచుగా సందర్శించి విద్యాసంబంధ వివిధ అంశాలను పరిశీలించి, అభివృద్ధికి తగు సూచనలు, సలహాలిచ్చి ప్రోత్సహించే ప్రక్రియ.

www.apteachers.in

www.apteachers.in

# అకడమిక్ మానిటరింగ్

| క్ర. సం. | స్థాయి | బాధ్యతలు | సందర్శనలు / తనిఖీ | సమీక్షలు |
|---|---|---|---|---|
| 1. | పాఠశాల | ప్రధానోపాధ్యాయులు | నిరంతర పర్యవేక్షణ | 1, 3వ శనివారములు |
| 2. | స్కూల్ కాంప్లెక్స్ | స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు | ఆధీన పాఠశాల లన్నింటిని నెలకు ఒక సారి సందర్శించాలి. | నెలకు ఒకసారి |
| 3. | మండలం | మండల విద్యాధికారి | ప్రతి నెలకు కనీసము<br>**PS / UPS – 05** తనిఖీ<br>**PS / UPS – 05** పర్యవేక్షణ<br>**PS / UPS – 10**<br>ఆకస్మిక సందర్శన | నెలకు ఒకసారి |

# అకడమిక్ మానిటరింగ్

| క్ర. సం. | స్థాయి | బాధ్యతలు | సందర్శనలు / తనిఖీ | సమీక్షలు |
|---|---|---|---|---|
| 4. | డివిజన్ | ఉపవిద్యాధికారి / **DLMT** | ప్రతి నెలకు<br>5 - **HS**<br>**10 – UPS**<br>**25 – Ele. Schools**<br>**01 – Model School**<br>**10% of school complex** | నెలకు ఒకసారి |
| 5. | జిల్లా | ఎ) జిల్లా విద్యాధికారి | జిల్లాలోని వివిధ క్యాటగిరి గల పాఠశాలలో 5% పాఠశాలలు | నెలకు ఒకసారి |
| | | బి) జిల్లా స్థాయి పర్యవేక్షణ బృందము | 3 నెలకొకసారి జిల్లాలలోని అన్ని పాఠశాలలను | 3 నెలకొకసారి |
| 6. | రాష్ట్ర | రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ బృందము | అన్ని డివిజన్‌లోని కొన్ని పాఠశాలలను | త్రైమాసిక |

www.apteachers.in

www.apteachers.in

# అకడమిక్ మానిటరింగ్ - వివిధ స్థాయిలు:

## పాఠశాల స్థాయి:

1. పాఠశాలలో జరిగే పాఠ్యాంశ, సహపాఠ్యాంశ, పాఠ్యేతర కార్యక్రమాలు మరియు విద్యార్థి యొక్క వ్యక్తిగత అభివృద్ధి జరగడానికి నిరంతర పర్యవేక్షణ అవసరం.
2. మొదటి పర్యవేక్షణ అధికారిగా ఇట్టి కార్యక్రమాల నిరంతర పర్యవేక్షణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేయాలి.
3. ఉపాధ్యాయులకు మార్గదర్శకముగా ఉండి పాఠశాలలో అన్ని కార్యక్రమాలు సక్రమంగా జరిగే విధంగా చూడాలి.
4. ఉపాధ్యాయులతో ప్రతి నెల 1, 3 శనివారములయందు సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణ నమోదు చేయాలి.

www.apteachers.in

www.apteachers.in

## స్కూల్ కాంప్లెక్స్ స్థాయి:

1. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తన పాఠశాలలో నిరంతరము మరియు తన కాంప్లెక్స్ పరిధిలో గల అన్ని పాఠశాలలను కనీసం నెలకు ఒకసారి పర్యవేక్షణ చేయవలయును.
2. విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి జరిగే విధముగా ఆ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించాలి. తదుపరి కార్యాచరణ తయారుచేయాలి.
3. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వారికి ఇవ్వబడిన నిధులను ఉపయోగించి తమ పరిధిలో గల అన్ని పాఠశాలలను సందర్శించి ఆ పాఠశాలల్లో పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పెంచాలి.
4. అకడమిక్ మానిటరింగ్ రిజిష్టర్‌లో పాఠశాలల పనితీరును నమోదు చేయడం మరియు వాటి పై సమీక్షించాలి.

## మండల స్థాయి:

మండలంలో విద్యాభివృద్ధి జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించే అధికారి మండల విద్యాశాఖాధికారి.

1. మండల విద్యాశాఖాధికారి వారికి నిర్ణయించిన విధులు భాధ్యతలను నిర్వహించాలి.
2. పాఠశాలలను రెగ్యులర్‌గా అకడమిక్ మానిటరింగ్ చేసి ఎ.జి.ఆర్. నందు నమోదు చేయవలయును.
3. ఒక పాఠశాలకు వెళ్ళినప్పుడు ప్రార్థన సమయము నుండి పాఠశాల సమయము పూర్తి అయ్యే వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా గమనించి ఉపాధ్యాయులకు కావల్సిన సలహాలు ఇవ్వాలి.

www.apteachers.in

www.apteachers.in

## మండల స్థాయి:

4. పర్యవేక్షణలో మంచి పాఠశాలలను గమనించి ఇతర పాఠశాలల ఉపాధ్యాయులను సందర్శించేటట్లు ఎం.ఇ.ఓ. సూచనలివ్వాలి.
5. ఆ పాఠశాలకు మరోసారి సందర్శనకు వెళ్ళినప్పుడు అకడమిక్ మానిటరింగ్ రిజిష్టర్‌ను పరిశీలించి అందు నమోదు చేసిన విషయాలు అమలుచేసారో లేదో చూడాలి.
6. ప్రతి నెల ప్రధానోపాధ్యాయుల సమావేశములో పాఠశాలల పనితీరును సమీక్షించాలి.

## మానిటరింగ్ నందు ఈ క్రింది అంశాలు పరిశీలించాలి:

1. పాఠశాల పనితీరు.
2. ప్రార్థనా సమావేశ నిర్వహణ.
3. కాల నిర్ణయ పట్టిక - కార్యక్రమాల నిర్వహణ.
4. ఉపాధ్యాయుల హాజరు.
5. తరగతి వారిగా పిల్లల హాజరు.
6. పాఠశాల విద్యాప్రణాళిక - కార్యక్రమ అమలు.
7. పాఠశాలకు మంజూరైన నిధులు - వినియోగము.
8. టి.ఎల్.ఎం వినియోగము, ఆట వస్తువుల వినియోగము.

www.apteachers.in

www.apteachers.in

## మానిటరింగ్ నందు ఈ క్రింది అంశాలు పరిశీలించాలి:

9. గ్రంథాలయ పుస్తకాల వినియోగము.
10. మధ్యాహ్న భోజన పథకం అమలుతీరు.
11. పచ్చదనము - పరిశుభ్రత.
12. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత - ఆరోగ్య వివరాలు.
13. బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ - పిల్లలు పాల్గొనేతీరు
14. పరీక్షల నిర్వహణ - మూల్యాంకనము.
15. పాఠశాల - సమాజ సంబంధాలు.
16. బడి గురించి, పిల్లల చదువు గురించి తల్లిదండ్రుల గురించి చర్చించడము.
17. వివిధ రకాల రికార్డుల నిర్వహణ.

## డివిజన్ స్థాయి:

- డివిజన్ స్థాయిలో **Dy.EO, DLMT, SCHM** తో కూడిన బృందం డివిజన్ స్థాయిలోని పాఠశాలలను పర్యవేక్షణ జరపాలి.
- డివిజన్ స్థాయిలో విద్యాభివృద్ధి జరగడానికి జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించే అధికారి ఉప విద్యాశాఖాధికారి.
- **DLMT** సభ్యులకు గుణాత్మక విద్యపై మరియు పర్యవేక్షణ పై పూర్తి అవగాహన కల్పించాలి.
- **Job chart** లో చెప్పిన విధముగా పాఠశాలలను, **SCHM** తో కూడిన బృందంతో తప్పని సరిగా **Panel inspection** చేయాలి.
- ప్రధానోపాధ్యాయులతో ప్రతినెలా సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- తప్పని సరిగా తమ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను నెలకొకసారి సందర్శించాలి.

www.apteachers.in

www.apteachers.in

జిల్లా స్థాయి :

- జిల్లా విద్యాధికారి, ప్రాజెక్టు ఆఫీసర్, అకడమిక్ మానిటరింగ్ అధికారి, మిగిలిన జిల్లా ప్రాజెక్టు అధికారులు, ఉపవిధ్యాదికారులు, డైట్ ప్రిన్స్‌పాల్, డైట్ లెక్చరర్స్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎస్.ఆర్.జిలు మరియు ఎంపిక చేయబడిన డి.ఆర్.జి.లు (ఎం.ఆర్.జిల నుండి) జిల్లా స్థాయి బృంద సభ్యులుగా ఉంటారు.

- పర్యవేక్షణలో గమనించిన విషయాలను జిల్లాస్థాయిలో **MEOలు, School Complex** ప్రధానోపాధ్యాయుతో సంబంధించిన విషయాలను చర్చించవలయును.
- జిల్లా భౌగోళిక అంశాలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలను జిల్లా బృందాలు సందర్శించాలి.

www.apteachers.in

www.apteachers.in

- జిల్లా స్థాయిలో **Monitoring team**లను తయారు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి పర్యవేక్షణ జరపాలి. పాఠశాలలను సందర్శించే సమయంలో గుర్తుంచుకోవలసిన అంశాలు జిల్లాలోని పాఠశాలల్లో పిల్లల హాజరు శాతము, ఉపాధ్యాయుల హాజరు శాతము, విద్యా ప్రమాణాలు.
- జిల్లా బృందాలు సందర్శించిన పాఠశాలలో పైన పేర్కొన అంశాలు సక్రమంగా నిర్వహించే విధముగా సూచనలు, సలహాలు ఇవ్వడం మరియు అవి అమలు అయ్యే విధముగా సంబంధిత అధికారులతో ఎ.ఎం.ఓ. సమీక్షను నిర్వహించాలి.

- జిల్లాస్థాయి **Subject forums**లను ఏర్పాటు చేసి **Subjects**నకు సంబందించిన విషయాలను చర్చించవలయును.
- **Sectorial Officers of DPO** కూడా జిల్లాస్థాయిలో తమ విధులతో పాటు, పాఠశాలలను పర్యవేక్షణ జరగాలి.
- జిల్లాలోని ఆదర్శవంతమైన పాఠశాలలను మిగతా ప్రధానోపాధ్యాయులు మరియు ఎం.ఇ.ఓ.లు సందర్శించేటట్లు చూడాలి.
- జిల్లా స్థాయి పర్యవేక్షణలో మంచి ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను **Review meeting** నందు ప్రశంసించవలయును.

www.apteachers.in

www.apteachers.in

రాష్ట్ర స్థాయి

- **C & DSE** నుండి అధికారులు, **SCERT** నుండి **professors** మరియు **SPO RVM** నుండి అధికారులు మరియు **selected SRG's** సంవత్సరములో మూడు నెలల కొకసారి రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షణ నిర్వహిస్తారు.

Thank you

www.apteachers.in